ANDHRA BHOOMI Phone: Editorial — 74883
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

వివాహములకు
బనారస్, బెంగళూర్, ధర్మవరం, కంచి, గద్వాల, సేలం, కోయంబత్తూర్, మధుర
చీరలు
పరిక్రోత్త సమూనాలు సరసమైన ధరలకు లభించును
తప్పక దయచేయండి
వి. అచ్యుతం
పత్తర్ గట్టి - హైదరాబాద్ ఫోన్ నెం. 46808
(IP)

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

Regd. A-369

కేన్సరు వ్యాధికి ఉత్తమ చికిత్స
ఇతర వైద్యములలో అసాధ్యమని తప్పిన మరొక మంత్రము పట్టవియెడలను ఒంటిలో సిరు పట్టని యెడల, కేన్సరు వ్యాధి అలికాయుర్వేద చికిత్సతో కుదురును. బాధలు భారములోపున తగ్గును ఈ చికిత్స రేడియం ఎక్స్రే, శస్త్రచికిత్సలను మించినది ప్రథమమునకే ఈ చికిత్సకు వచ్చి నచో అపాయములు తప్పుటయేగాక కుదిరికియు బాలశీఘ్రము
ఖండవల్లి రాజారావు
8-1-828 శివాజీనగర్, సికిందరాబాద్.
వేళ ఉదయం 7నుండి 11గంటల వరకు మాత్రము.
(R-3674)

సంపుటి 6 : సంచిక 176 ★ సికిందరాబాద్ 31-3-1966 గురువారం ★ 6 పేజీలు: 8 పైసలు

ఆహార కొరత నివారణకు అమెరికా నుండి తక్షణ సహాయం

అభివృద్ధి ప్రణాళికలకు తోడ్పాటును కొనసాగించనున్నట్టు ఇందిర-జాన్సన్ సంయుక్త ప్రకటనలో హామీ

వియత్నామ్ సమస్య పైపరస్పరం వైఖరులు తెలుపుకొన్నట్టు వెల్లడి

వాషింగ్టన్, మార్చి 30 (పి.టి.ఐ)

ఇండియా ఆర్థికాభివృద్ధి ప్రణాళికలకు అమెరికా సహాయం కొనసాగగలదన్న హామీ, దేశంలో ప్రస్తుత ఆహారకొరతను తీర్చడానికి తక్షణ సహాయం ప్రెసిడెంట్ జాన్సన్ ప్రధాని ఇందిరాగాంధీ తమ రెండు రోజుల చర్చల అనంతరం నిన్న రాత్రి జారీచేసిన సంయుక్త ప్రకటనలోని ముఖ్యాంశాలు.

భారత-అమెరికాల మధ్య మైత్రిని అభివృద్ధిపరచడానికికూడా అంగీకరించడం జరిగినట్టు ఈ ప్రకటన తెలిపినది

కాష్మీరంట్ ప్రకటనగురించి సంయుక్తప్రకటనలో ప్రస్తావన వచ్చినది "కాష్మీరంట్లో ప్రారంభించిన కృషి కొనసాగాలని" ప్రకటన పేర్కొన్నది

ఇటీవలి కాలంలో పాకిస్తాని వాయకులు కాష్మీరంట్ ఒప్పందాన్నికించపరస్తూ ప్రకటనలుచేయడం, భద్రతామండలిచ్చా కాశ్మీర్ సమస్యపై చర్చలను పునః ప్రారంభించడానికి యత్నించడం దృష్ట్యా సంయుక్త ప్రకటనలోని ఈ ప్రస్తావనకు విశేషప్రాముఖ్యత కలదని భావిస్తున్నారు

ఈ సంయుక్తప్రకటన కాష్మీరంట్ ఒప్పందానికి ఆమోద ముద్రవేయడం సెప్టెంబర్ 20నుండలితీర్మానం దానికివిరుద్ధ వ్యాఖ్యానాలుచేసి దానిప్రకారం భద్రతామండలి చర్చజరిపించాలని పాకిస్తాన్ యత్నం ప్రస్తావన తీసుకురాకపోవడం గమనార్హమని అంటున్నారు.

బలప్రయోగానికి ఒడిగట్టకుండా వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న ఐక్యరాజ్యసమితిలక్ష్యాలకు ఈ సంయుక్త ప్రకటన పూర్తిమద్దతును ప్రకటించినది

వియత్నామ్ ప్రస్తావన

ఈ సంయుక్త ప్రకటనలో వియత్నామ్ సమస్య ప్రస్తావనకూడా వచ్చినది అమెరికా అధ్యక్షుడు తమ ప్రభుత్వ విధానాలను స్పష్టంచేశారని, శ్రీమతి ఇందిరాగాంధీ ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి భారత ప్రభుత్వం చూపుతున్న ఆసక్తిని, చేస్తున్న కృషిని వివరించారని ప్రకటన పేర్కొన్నది.

తమ దేశస్వాతంత్ర్యాన్ని, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకుంటామన్న దృఢనిర్ణయాన్ని ఇందిరాగాంధీ ప్రకటించారని సంయుక్తప్రకటన తెలిపినది. వైమానికదాడుల ఇండియాకుగల ముప్పును గురించికూడా ఆమె వివరించారు.

దురాక్రమణ విధానాలు శాంతికి భంగకరమని ప్రత్యేకించి ఆసియాలో శాంతికి భంగకరమని ఉభయ వాయకులు అభిప్రాయపడ్డారు.

స్వాతంత్ర్యాన్ని, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకోవాలన్న ఇండియా నిర్ణయాన్ని గురించి శ్రీమతి ఇందిరాగాంధీ చేసిన ప్రకటన సమగ్రమైనదని అదివైపానాల్ల కలిగే ముప్పుకేకాక పాకిస్తాన్తో కలిసి మనకేవల్ల ఏర్పడిన ప్రమాదానికైనా సిద్ధమైనదని భావిస్తున్నారు.

ఆర్థికాభివృద్ధి విషయంలో పాన్లమెంటరీ ప్రజాస్వామిక వ్యవస్థలో అంతర్భాగంగా ఇండియా సాధిస్తున్న మహత్తర కృషిని అమెరికా ప్రజలు ప్రభుత్వ తోడ్పాటుకూడా తెలియగలరని ప్రత్యేకించి ప్రపంచ బ్యాంకు ఆధ్వర్యంలో ఈ తోడ్పాటు అందనియడుతుందని జాన్సన్ హామీ ఇచ్చినట్టు సంయుక్త ప్రకటన తెలుపుతున్న.

సహాయ పునరుద్ధరణ

తర్వాత సంయుక్తంగా విలేకరులకు వివరించిన ఒక సంయుక్తప్రకటనలో ప్రెసిడెంట్ జాన్సన్ ఏడాదిగా భారతదేశానికి అందిస్తున్న సహాయాన్ని పునరుద్ధరించడానికి పాకిస్తాన్ పోరాటం సమయంలో నిలిపివేయబడిన అమెరికా సహాయంలో కొంతభాగాన్నే కాష్మీరంట్ ఒప్పందం కుదిరిన తర్వాత ఇదివరకే పునఃప్రారంభించడం జరిగినదని అన్నారు.

ప్రపంచ బ్యాంకుతో సంప్రదించి ఈ సహాయాన్ని మరింత విస్తరించాలన్న దే సంయుక్త ప్రకటన ఉద్దేశం

అమెరికా ఆర్థిక సహాయాన్నిగురించి సంయుక్త ప్రకటనలో గల ప్రస్తావన ఇండియాకు మాత్రమే వర్తిస్తుందని పాకిస్తాన్కు కూడా దానంతటదే వర్తిస్తుందనిఅనుకోరాదనిమోయర్స్ స్పష్టం చేశారు. పాకిస్తాన్కు సహాయం గురించి వాకేమీ తెలియదు అని ఆయన అన్నారు.

ప్రెసిడెంట్ జాన్సన్, శ్రీమతి ఇందిరాగాంధీ గంటకుపైగా తమలోపలే చాదులతో కలిసి సమావేశమైనారు. జరిపిన తర్వాత ఈ సంయుక్త ప్రకటన జారీచేశారు.

నిన్న ఉదయం అమెరికా విదేశాంగ కార్యదర్శి డీన్ రస్క్ శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకున్నారు.

అణ్యాయుధాలవ్యాప్తిని అరికట్టడంపై వాషింగ్టన్ వియత్నామ్ పరిస్థితి ఈ సమావేశంలో చర్చకు వచ్చినవి, బ్రిటన్ ప్రోద్బలంతో సౌదీ అరేబియా రాజధాని ఏర్పాటు చేయాలని యత్నిస్తున్న ముస్లిం రాజ్యాలకూటమి గురించి కూడా చర్చవచ్చినది

ఈ కూటమిని అమెరికా తదితర పశ్చిమ రాజ్యాలు ఆయుధాలు అమ్మడం అని ఇతరదేశాలకుచేరే వాటిపట్ల రాంతికి పర్యవసించగల ప్రమాదాన్ని గురించికూడా ప్రస్తావన వచ్చినది

అమెరికాఆర్థిక సహాయాన్నిగురించి ప్రెసిడెంట్ జాన్సన్ ఇచ్చిన హామీ నిర్దిష్టంగాలేకున్నా ప్రపంచ బ్యాంకును గురించిన ప్రస్తావనఉన్నా, ఈ ప్రకటనతో ఇటీవల ఈ విషయంలో ఉన్న అస్థిరత తొలగిపోయిందని అనుకుంటున్నారు.



ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ గత ఆదివారంనాడు "సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్" కొత్త భవనాన్ని ప్రారంభించిన దృశ్యం

క్రిమి సంహారక ఔషధాలు, ఎరువులు సరఫరా పద్ధతి

విస్తరణకుపూర్వం శాస్త్రజ్ఞులతో సంప్రదించాలని అంచనాల కమిటీ సిఫార్సు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ మార్చి 30

ఎరువులు, క్రిమిసంహారక ఔషధములు సరఫరాచేసే సందర్భంలో అవురించే విభాగాన్ని ఇంకా విస్తరణచేయడానికి పూర్వం ప్రభుత్వం ప్రముఖ శాస్త్రజ్ఞులతో సంప్రదించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ శాఖాలుకు అంచనాల కమిటీ సిఫార్సు చేసింది

అంచనాలకమిటి అధ్యక్షుడు డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావు పంచాయతీరాజ్ శాఖపై రూపొందించిన నివేదికను శాసనసభకు సమర్పించారు. క్రిమిసంహారక ఔషధాలు ఉపయోగించే పొలాలలోపండిన ఆహారధాన్యాలు భుజించిన ప్రజలకు క్రమేణా కాన్సర్ వ్యాధి వస్తోందని అమెరికా దేశపు ప్రముఖ జీవశాస్త్రవేత్త మిస్ రాచెల్ కార్సన్ వెలిబుచ్చిన అభిప్రాయాన్ని డాక్టర్ టి వి ఎస్. చలపతిరావు సూచించారు.

ఉచితంగాక్రిమిసంహారక ఔషధాలను సరఫరాచేసే విషయంలో కమిటి పాత్రధారిగాచేస్తూ, గ్రామ ప్రాంతాలలో ఈమందులను అత్యధికస్థాయిలో వినియోగించుకోవడానికి సందర్భంలో విస్తారంగా ఉపయోగిస్తున్నారని తెల్పింది. కెమికల్ ఎగ్జామినర్ రిపోర్టుకూడా పైవిషయాన్ని ధృవీకరించిందని కమిటి పేర్కొంటూ, విష మూలికలతో కూడిన ఈ ఔషధాల సరఫరా విషయంలో కట్టుదిట్టాలుచేస్తూ కొన్ని నిబంధనలను రూపొందించాలని అంచనాల కమిటి ప్రభుత్వానికి సిఫార్సు చేసింది

రేడియో కేంద్రాలకు వ్యవసాయ సలహాలు

విజయవాడలో శాఖ నెలకొల్పే సూచన

(ఆంధ్రభూమి ప్రత్యేకప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 30

ఆల్ ఇండియా రేడియో, విజయవాడలో వ్యవసాయక్షేత్ర, గృహయూనిట్ను నెలకొల్పాలని సంకల్పించింది.

రేడియో కేంద్రాలకు సముచితమైన సలహాలను ఇస్తూ సారథ్యం వహించడానికి నూతనంగా నెలకొల్పదలచిన యూనిట్ కేంద్ర ఆహార మంత్రిత్వశాఖకు రాష్ట్ర వ్యవసాయ శాఖలకు మధ్య పటిష్టమైన సంబంధాలు రూపొందిస్తుంది. రేడియో కేంద్రాలకు ఈసంస్థ వ్యవసాయ సంబంధమైన సలహాలను ఇస్తుంది

సమాచార, బ్రాడ్ కాస్టింగు మంత్రిత్వశాఖ 1965-66వ సంవత్సరానికి ప్రకటించిన వార్షిక నివేదికపల్ల ఇటువంటి శాఖ ఒకటి ఆల్ ఇండియా రేడియో డైరెక్టరేటు జనరల్ కార్యాలయంలో నెలకొల్పబడుతుందని తెలుస్తున్నట్టు తెలుస్తోంది

రాష్ట్ర హోమ్ మంత్రి హజ్ యాత్ర

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ మార్చి 30

రాష్ట్ర హోంమంత్రి శ్రీమతి అవ్వారు అలీఖాన్ తన కుటుంబీకులతో హజ్ యాత్రకు బయలుదేరారు. ఆయనకు నాంపల్లి రైల్వేస్టేషన్లో మిత్రులు ఇచ్చిన ప్రేమపూర్వక అభినందనలు అందుకున్నారు. వారిలో శ్రీ ఎం. కె. వెంకటయ్య, శివకుమార్ లాల్ రస్తోగి, హుసేన్ ప్రభృతులు వున్నారు.

రాంపెంట్ ఒప్పందాన్ని ఉల్లంఘించి సరిహద్దులో పాక్ సైనిక సమీకరణ

న్యూఢిల్లీ, మార్చి 30 (పి.టి.ఐ)

తాష్కెంట్ ఒప్పందం అనంతరం గత కొద్ది నెలలలోను పశ్చిమ సరిహద్దులో పాకిస్తాన్ మూడుసార్లు ఉల్లంఘనలుచేసినదని రక్షణమంత్రి చవాన్ నేడు రాజ్యసభలో చెప్పారు

సరిహద్దుకు అవతలివైపున పాకిస్తాన్ తన సైనికబలం పెంచుకొనడానికి సంబంధించిన వేయి ఉల్లంఘనలు కాల్పులు జరుపుతున్నట్టు మాత్రం ఎట్టిసమాచారం అందలేదు. ఈ ఉల్లంఘనపై మనంఫిర్యాదులు సమర్పించామని మంత్రి చెప్పారు

పాకిస్తాన్ సైనిక విభాగాలలో కొందరికి సలహాదారులుగా కూడా ప్రభుత్వానికి సమాచారం అందినదని రక్షణ మంత్రి చెప్పారు. సరిహద్దులోని పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నామని మంత్రి చెప్పారు.

సరిహద్దులోని ఖమ్కరన్పై పాకిస్తాన్ ఒకటి రెండుసార్లు ఉన్నదా అని శ్రీ ఎల్. కె. జాఖడియా అడుగగా లేదని చవాన్ సమాధానం చెప్పారు.

రాంపెంట్ సరిహద్దు పొడవునా సరిహద్దు నిర్ణయాలను ఉల్లంఘించక పోయినప్పటికీ రాజకీయపరమైన పాకిస్తాన్ తనబలం పెంచుకోవడం ద్వారా యుద్ధ నియమాలను ఉల్లంఘించినదని మంత్రి చెప్పారు.

తెలంగాణాలో టీచర్ల శిక్షణా సౌకర్యాలు పెంచాలని అభ్యర్థన

హైదరాబాద్, మార్చి 30

తెలంగాణాప్రాంతంలో ప్రాథమికోన్నత పాఠశాలలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కలిగి ఉన్నారని సత్యనారాయణ అనుచరులకు బాగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు లేకపోవడం శిక్షణ పొందని వారిని ఉపాధ్యాయులుగా నియమించారని పేర్కొంటూ తెలంగాణా ప్రాంతంలో ప్రాథమికోన్నత పాఠశాలలకు 800 మంది అభ్యర్థులకు శిక్షణను ఇవ్వవలసిన విధంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఆంజనేయులు ఒక ప్రకటన చేశారు.

తెలంగాణాలో మరొక ప్రాథమికోన్నత పాఠశాలని స్థాపించాలని తద్వారా శిక్షణ పొందిన ఉపాధ్యాయుల కొరతను నివారించి ఉపాధ్యాయ సమగ్రతను పెంపొందించడానికి కోర్టుదాలనికోరారు

పతి జిల్లాలో భిక్షుక గృహాలు ఏర్పరచాలని శాసనసభ్యుల సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 30

రాష్ట్రంలో భిక్షుకుల సంఖ్య పెరుగుతున్నందుకు అసెంబ్లీలోని పెక్కుమంది సభ్యులు విచారాన్ని వ్యక్తం చేశారు

ఫలితంవత్సరం పూర్తి అయ్యేలోగా భిక్షుకులను తొలగించడానికి నిర్దిష్టమైన పథకాలను రూపొందించడంతోపాటు వాటిఅమలుకు వచ్చే సంవత్సరంబడ్జెట్ లో కొంత దానాన్ని కేటాయించవలసిందని నేషనల్ డెమోక్రాట్ల పాయకుడు శ్రీ తన్నేటివిశ్వనాథం ప్రభుత్వానికి సూచించారు.

దేశం స్వతంత్రమై 18 సంవత్సరాలు గడచినతర్వాత కూడా రైల్వే ప్లాట్ ఫారాలమీద తిరుగుతున్న అనాథాశ్రమాలైన భిక్షుకులు యాత్రికులుగా ఇక్కడికి వచ్చే విదేశీయులకు కనపడి వారికి మనపట్ల దేశంపట్ల తేలిక అభిప్రాయం కలుగజేస్తున్నట్టు ఆయన తెలియచేసారు

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నగరంలో నిర్మించిన రెండు భిక్షుక గృహాలలో భిక్షుకులు ఉండనట్టు తనకు తెలియవచ్చినట్టు శ్రీతమ్మిన పోతరాజు (కమ్యూనిస్టు) తెలియచేశారు.

ఈ పరిస్థితి పర్యవసానానికిగల కారణాన్ని తెలుసుకొనవలసిన అవసరమైతే హా ఉన్నదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు

ప్రతి జిల్లాలోను రెండు మూడు భిక్షుక గృహాలను ఏర్పాటు చేసి వాటిని సమర్థవంతంగా నిర్వహించవలసిందని శ్రీ లుకలాపు బత్తుడదాను (కాం) ప్రభుత్వానికి సూచించారు ఈ చర్యతో కొంతవరకు సమస్యను కాస్తతగ్గుతుందని ఆయన అన్నారు

రాష్ట్రంలో భిక్షుకుల సంఖ్య పెరుగుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసునని సాంఘిక సంక్షేమ శాఖమంత్రి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి చెప్పారు.

సాంఘిక సంక్షేమ శాఖను తీసుకున్నప్పటి నుండి ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నట్టు ఆమె తెలియచేసారు. జిల్లాలలో భిక్షుక సమస్యను పరిష్కరించడానికి మహారాష్ట్ర ప్రభుత్వం చేకొంటున్న చర్యలను తాను గమనించినట్టు మంత్రి వెల్లడించారు. తాను సరిపిన ఈ పరిశీలనను ప్రభుత్వం పరిశీలించి భిక్షుకులను తొలగించడానికి తగు చర్యలు గైకొనవలసిన ఆమె అన్నారు రాష్ట్ర ప్రభుత్వ ఉపచర్యలు గైకొనడంతో పాటు రాష్ట్రానికి అదనపు ఆర్థిక సహాయం అందచేయవలసిందని కేంద్రాన్ని కోరినట్టు ఆర్థిక మంత్రి తెలియచేసారు ఈ చర్యల వలన ఈ మార్చు ఆఖరు నాటికి ఒకవేళ ప్రాప్తు మొత్తం 256కోట్లకు తగ్గగలదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేసారు.

కంటోన్మెంట్లో ఇళ్ల నిర్మాణంపై నిషేధం: సభ్యుల అసమ్మతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 30

సికిందరాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలోని నివేశన స్థలాలలో ప్రైవేటువ్యక్తులు ఇళ్లు నిర్మించుకోవడం కుదరదని కంటోన్మెంట్ బోర్డు అధికారులు నిషేధాజ్ఞ జారీచేసినందుకు శాసనసభ్యులు నేడు అసమ్మతి ప్రకటించారు.

ఈ నిషేధాన్ని తొలగించవలసిందని కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖకు విజ్ఞప్తి చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ హనుమంతరావు, శ్రీ గోపాల కృష్ణయ్య ఒకప్రశ్నలో అడగారు.

ఈ నిషేధాన్ని తొలగించవలసిందని కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖకు విజ్ఞప్తి చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ హనుమంతరావు, శ్రీ గోపాల కృష్ణయ్య ఒకప్రశ్నలో అడగారు.

పూనాలోని సదరన్ కమాండ్ జి.వి.సి.ఇ.సి. ఈ నిషేధాజ్ఞను జారీ చేసారని ఆయనే దానిని తొలగించాలని మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ చెరుకూమామాయుడు తెలియచేసారు సభ్యుల కోర్కెపై ప్రభుత్వం ఈ విషయంపై దానికి సంబంధించిన అధికారులను సంప్రదించగలదన్నారు.

జిల్లా పరిషత్తుకు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్

అంచనాల కమిటీ సిఫార్సు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 30

ప్రత్యేక పంచాయతీరాజ్ ఇన్స్పెక్టరు శాఖాలయం ఏర్పాటు చేయాలని, ప్రత్యేకంగా పంచాయతీరాజ్ సర్వీసు నెలకొల్పాలని పంచాయతీరాజ్ శాఖపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ శాఖాలుకు అంచనాల కమిటీ రూపొందించిన నివేదికలో సూచించారు. నేడు ఈ నివేదికను అసెంబ్లీకి సమర్పించారు.

జిల్లా పరిషత్తులను, రెవెన్యూ పద్దుల లోర్డును, సమితులను రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లు తనిఖీచేయడం పాటించడం లేదని కమిటీ అభిప్రాయపడింది, పంచాయతీరాజ్ సంస్థల వ్యయ సమూనాలు అధికంగా ఉంటుంది.

1960వ సంవత్సరంలో ఈ సంస్థల వ్యయం 18.12 కోట్లు రూపాయలు 1965వ సంవత్సరం నాటికి ఈ వ్యయం 41.28 కోట్ల రూపాయలకు పెరిగింది.

పరిషత్తులు, సమితులు, పంచాయతీలు, వివిధ పథకాలను అమలు పరస్తున్న తీరుతెన్నులను కనీసం మూడు నెలలకొకసారి తనిఖీ చేయాలి

జిల్లాపరిషత్తు పరిపాలనా యంత్రాంగంపై పర్యవేక్షణ పర్యవేక్షణ అవసరమైనదానికి. జిల్లాపరిషత్తుకు మాతనంగా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరును నియమించాలని కమిటీ మరొక ప్రధానమైన సిఫార్సును చేసింది. తనదనికి నియుక్తుడయ్యే అధికారి కలెక్టరుగా అనుభవం పొందిన సీనియరు ఆఫీసరు హోదాలోనిగి ఉండాలి

వివిధ పథకాల అమలుపై అజ్మాయిషీ జరపడానికి, జిల్లాస్థాయిలో ఒక శాశ్వత మండి-పుకమిటీని నెలకొల్పాలని గ్రామకరణాలకు సముచితమైన శిక్షణను ఇచ్చిన తరువాత గ్రామపంచాయతీల లెక్కలను బ్రాయడానికి వారినిప్రయోజనకరంగా వినియోగించుకోవాలని కమిటీ సిఫార్సు చేసింది

సాంఘిక విద్యాశాఖాధికారి లేక ప్రత్యామ్నాయంగా విద్యాశాఖ విస్తరణాధికారి పదవిని రద్దుచేయాలని అంచనాల కమిటీ సూచించింది ఇద్దరు అధికారులు హోదాలను, ఏ ఒక్క అధికారికైనా అప్పగించవచ్చును.

వ్యవసాయ పట్టభద్రులు పరిపాలనా శాఖలో శిక్షణ పొందిన తరువాత, వారిని బ్లాక్ డెవలప్మెంటు అధికారులుగా నియమించాలని ఈ కమిటి అభిప్రాయపడింది ఎందువల్లనంటే వ్యవసాయోత్పత్తిని అభివృద్ధి చేయడమే, నిశ్చేష్టకృతమైన ఈ పరిపాలనా శాఖల లక్ష్యం.

ఈ శాఖకు పంపబడినవిధి నిబంధనలన్నిటిని క్రోడీకరించడం అవసరమని పై కమిటీ అభిప్రాయపడింది.

పంచాయతీ సంస్థల నిర్మాణంలో మార్పులు

పంచాయతీరాజ్ సంస్థల నిర్మాణంలో ఈ దిగువ మార్పులను అంచనాల కమిటి సూచించింది.

సమితి అధ్యక్షుణ్ని ఎన్నుకోవడానికి సమితి ప్రాంతంలోని సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పంచాయతీ సభ్యులు ఓటర్లుగా వాలి. జిల్లా పరిషత్తు అధ్యక్షుణ్ని, సమితుల అధ్యక్షులను మాత్రమేగాక, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల సభ్యులు ఎన్నుకోవాలి.

రాజస్థాన్ పద్ధతిని, లేక ఎన్నికల విధానాన్ని ప్రభుత్వం పరిశీలించాలని ఈ కమిటీ సూచిస్తూ ఈ పద్ధతిసంతృప్తికరంగా ఉన్నట్టయితే ఆంధ్రప్రదేశ్ లో కూడా అమలుపరచాలని కోరింది.

ప్రభుత్వ నిధులు, 99 చిన్న పద్దుల క్రింద సమితులకు అభివృద్ధిచేయడంలో పక్షపాతకత్వం కనిపించడం లేదని కమిటి పేర్కొంటూ, పై సంఖ్యను తగ్గించాలని సూచించింది.

పరిశ్రమల శాఖ, సమితులు, పంచాయతీల ఆధ్వర్యాన కొనసాగే గ్రామీణ పరిశ్రమలలో ఉద్యోగావకాశములు కల్పించలేకపోయినందుకు ఈ కమిటి నిశితంగా విమర్శించింది.

వ్యవసాయరంగానికి, వివిధ గ్రామీణ పరిశ్రమలకు వినియోగపడగల ఆధునిక పరికరాలు ఉత్పత్తిచేయడానికి ఒక కేంద్ర వర్క్షాపును నెలకొల్పాలని కూడా ఈ కమిటి సిఫార్సుచేసింది.

ఇపాక్స్లో అనుసరిస్తున్న పద్ధతిపై ప్రతి గ్రామంలోను ఉత్పత్తులకు, వినియోగదారులకు కావలసిన సదుపాయాలు కల్పించాలని ఈ కమిటి సూచించింది.

పరిశ్రమలకు పాటించవలసిన ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికై గైకొనవలసిన చర్యలగురించి పబ్లిక్ అకౌంట్సు కమిటి అలోచించాలనన్న అభిప్రాయాన్ని కమిటి కార్యదర్శి నివేదిక వ్యక్తీకరించింది

పరిశీలనా సంవత్సరం(1962-63)లో అన్నిరకాల గ్రామాలలో అర్హులకు మిగులుమొత్తం 9 కోట్ల 10 లక్షల రూపాయలని నివేదిక తెలిపింది.

కేటాయించిన నిధులు వినియోగించని ప్రభుత్వ శాఖలు

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 30

ప్రభుత్వశాఖలు తమకు అవసరంలేని నిధులను దగ్గర ఉంచుకొన్నందుకుపబ్లిక్ అకౌంట్స్ కమిటి అందోళన వ్యక్తం చేసింది ఖర్చుకాని మొత్తాలను సంవత్సరాంతంలోగా వాపసు చేయాలని కమిటి సూచించింది

అర్థకవ్యవహారాలలో ప్రభుత్వశాఖలు క్రమశిక్షణను పాటించకపోతే ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికై గైకొనవలసిన చర్యలగురించి పబ్లిక్ అకౌంట్సు కమిటి ఆలోచించాలనన్న అభిప్రాయాన్ని కమిటి కార్యదర్శి నివేదిక వ్యక్తీకరించింది

పరిశీలనా సంవత్సరం(1962-63)లో అన్నిరకాల గ్రామాలలో అర్హులకు మిగులుమొత్తం 9 కోట్ల 10 లక్షల రూపాయలని నివేదిక తెలిపింది.

ఇండియాకు 171 మిలియన్ డాలర్లు కెనడా సహాయం

ఒట్టావా మార్చి 30 (ఎ.ఎ.పి)

ఇండియాకు సహాయం చేయడానికి 1965-66 సంవత్సరం బడ్జెటులో కెనడా 171 మిలియన్ డాలర్లు కేటాయించిందని విదేశాంగమంత్రి పాల్ మార్టిన్ నిన్నటిరోజున చెప్పారు

వర్ధమాన దేశాలకు కెనడాకల్పించే సహాయపు పద్దుక్రింద ఈమొత్తాన్ని కేటాయించినట్టు ఆయన కామన్సు సభలో తెలిపారు.

రామశేషయ్య మరణం

నందికొట్కూరు, మార్చి 30

సిద్ధాంతి శ్రీ చింతలపల్లి రామశేషయ్యనందికొట్కూరులో ఈనెల 25వ తేదీ రాత్రి మరణించారు

శ్రీరామశేషయ్య లాయలసీమలో సుప్రసిద్ధులైన జ్యోతిష్యశాస్త్రవేత్త. ఉభయ భాషా ప్రవీణులు. వ్యాసాంగకర్తగా, ఈ గ్రామ పురోహితులుగా అయిన పలుకుబడిని సంపాదించారు. ఆయన వయస్సు 66 సంవత్సరాలు. వారికి ముగ్గురు కుమారులు ముగ్గురు కుమార్తెలు భార్య ఉన్నారు.

పంచాంగం

గురువారం, మార్చి 31

శ్వేతవరాహ కల్పే వైవస్వత మన్వంతరే అష్టావింశతితమ కలియుగే ప్రథమ పాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే మేరోర్దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య పశ్చిమదిగ్భాగే రామక్షేత్రే అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమాన శోభకృత్ సంవత్సర చైత్రశుక్ల నవమి ఉదయం గం. 11 27 నిం॥ వరకు తదుపరి దశమి. పునర్వసు ఉదయం గం. 9-10 నిం॥ వరకు తర్వాత పుష్యమి. వర్జ్యం సాయంత్రం గం. 4-36 నిం॥ నుండి గం. 6-05 నిం॥ వరకు.

ఉదయము ఏ కొత్త ప్రయత్నము లకూ శుభము కాదు క్రీడారంగ సంబంధ విషయములూ ప్రయత్నములూ స్పెక్యులేషన్ ఉద్యోగ ప్రయత్నములూ. గృహములు మారుట కొనుగోలు చేయుట మానుకొనుటయే మంచిది.

మధ్యాహ్న సాయంసమయ సమయములు ప్రయాణములూ, ఉద్యోగ ప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ వ్యాపారపు ఒప్పందములకూ బహిరంగసభ లకూ శుభము.

వ్యాపారరంగము:- బంగారముధర యథాతథముగానుండును వెండి నూనెలు మామెకాలు ప్రతి జనపదాల స్టాకులు షేర్లు ధర హెచ్చును

ఆంధ్రభూమి

గురువారం, 31 మార్చి 66

తాష్కెంట్ ఒప్పందం: మన డిప్లొమసీ

తాష్కెంట్ ఒడంబడికను ఒక తాయెత్తుగా భావించి, ఇండియా—పాకిస్తాన్ స్నేహాన్ని సాధించడంలో అది మంత్రశక్తిగా ఉపయోగిస్తుందనే నమ్మకం ఢిల్లీ వాయకవర్గానికింకా వదలలేదు. అమెరికాలో ప్రెసిడెంట్ జాన్సన్ చర్చలలో శ్రీమతి ఇందిర ఇంచుమించు అదే భావాన్ని వెల్లడించారు. ఎన్ని అనుభవాలు కలిగినా, భ్రాంతులను నమ్ముకోవడం తప్ప, యథార్థాన్ని బాహాటంగా అంగీకరించే అవసరాన్ని గాని, విధానాలను మార్చుకోగల్గే శక్తిగాని మన పాలకవర్గానికి అలవడుతుందనే ఆశ పెట్టుకోవడం వృథా అనిపిస్తున్నది. వాళ్లదొక విచిత్రమైన సైకాలజీ. ఆదర్శం, ఔదార్యం అనే ముసుగుక్రింద తమ అసమర్థతను దాచిపెడుతున్నారు. మొత్తం జాతికి ఎంత విసుగు పుడుతున్నా వారికి లక్ష్యం లేదు.

వాషింగ్‌టన్‌లో శ్రీమతి ఇందిర అలాంటి "గాలిమేడ భావాలు" వెలువరిస్తూన్న సమయంలోనే, రావల్పిండిలో బాహాటంగా మరొక నాటకం జరుగుతున్నది. అదే తాష్కెంట్ ఒప్పందం పశ్చాత్తాపాన్ని పాక్ పాలకులు చిత్తుకాగితంకంటే హీనంగా చూస్తూ ప్రసంగిస్తున్నారు. శ్రీమతి ఇందిర అమెరికా వెళితే, కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం ప్రెసిడెంటు లీ-షాప్ చీకరాచీ వచ్చాడు. అతనికి పాక్ నియంతలు కర్పూర నీరాజనాలిస్తున్నారు. పరస్పర సౌభ్రాతృత్వాన్ని ప్రకటించుకుంటున్నారు. లీ-షాప్ చీ విశృంఖలంగా మాటాడుతున్నాడు. ఇండియా - పాకిస్తాన్ యుద్ధంలో, లాహోర్ రంగంలో "శత్రువు"ను దావు దెబ్బ కొట్టిన "లాహోర్ వీరులను" ఆ మహాశయుడు ఘనంగా ప్రశంసించాడు! అటువంటి వీరుల గడ్డను సందర్శించినందుకు ఆనందంతో గర్విస్తున్నాడట!

"శత్రువు"లను ఎవరు? భారతీయులు! దురాక్రమణం జరిపింది ఎవరు? భారతీయులు! పాక్ వీరుల చేతులో "దావు దెబ్బ"తిన్నది ఎవరు? భారత సైనికులు! తాష్కెంట్ ఒప్పందాన్ని పాక్ నియంతలు ఆ విధంగా వాటిస్తున్నారు. ఒకరిపై నొకరు ద్వేష ప్రచారాన్ని చేయరాదనేది తాష్కెంట్ ఒప్పందంలోని ముఖ్యమైన షరతులో ఒకటి! మన ప్రభుత్వం ఆ షరతును పరమ శ్రోత్రియంగా పాటిస్తున్నది. పాక్ నియంతలకు అటువంటి పట్టింపులు లేవు. తాము స్వయంగా ద్వేషాన్ని వెలిగక్కడమే కాక, మనల్ని, రష్యన్ పాలకులనూ హెచ్చరించడానికా అన్నట్టు పాక్ నియంతలు చైనా అధ్యక్షుడిని తమకు వచ్చి అతిథిచేత కస్వరంపు కూతలు కూయిస్తున్నారు. తాష్కెంట్ ఒప్పందానికి గడ్డిపరక విలువకూడా తాము యివ్వడంలేదని మనకూ, పాక్సాకూ, అమెరికాకూ తెలియ చెయ్యడమే వాళ్ల ఉద్దేశం.

మధ్యవర్తిగా ఉండి ఒప్పందాన్ని జరగనీయక చేసిన రష్యన్ ప్రధాని కోసిగిన్ పాక్ నియంతల పట్ల వైఖరిని పట్టించుకోవడం లేదు. రష్యన్ నియంతలకు కావలసింది ఒప్పందం అమలు జరిగడం కాదేకాదు. అది ఏమైపోయినా వారికి చింతలేదు! ఇండియా నష్టపడితే పడనీ! ఆ కారణంపైన రష్యాను విమర్శించే శక్తి ఇండియాకు లేదు. ఉండబోదు. తాము ఏమిచేసినా సరే మీదగ్గిపేసి ఊరుకుంటుందిగాని మనతో స్నేహం నుండి జారిపోయే అవకాశం ఇండియాకు లేదు. పాకిస్తాన్‌తో ఒక రకమైన సంబంధాన్ని ఏర్పరచుకుని అక్కడ తమ ప్రాబల్యానికి అంకురార్పణ చేయడానికి తాష్కెంట్ సమావేశాన్ని రష్యా ఏర్పాటు చేసిందేగాని ఇండియాకు న్యాయంచేకూర్చడానికా?

అందుకనే ఇండియాపై ద్వేష ప్రచారాన్ని తిరిగి పెడయెత్తునపాకిస్తాన్ ప్రారంభిస్తే, ఆ నియంతలను రష్యన్ పాలకులు వద్దన్నుమాట అనడానికి యిష్టపడడంలేదు. పైగా,— "మీరు మాత్రం జవాబు చెప్పకండా సహించి ఊరుకోండి; మౌనంగా భరించండి!" అని మన నాయకులను హెచ్చరించారు! పాకిస్తాన్‌తో కొత్తగా ఏర్పడిన స్నేహాన్ని వృద్ధిచేసుకోవాలని రష్యన్ల ఆపేక్షయం. ఇండియా స్నేహం ఎక్కడికీ పోదని వాళ్లకు తెలుసు; మన మైత్రకరనాన్ని, నిస్సహాయతను అన్ని రాజ్యాలు తుణ్ణంగా గ్రహించాయి.

తాష్కెంట్ ఒప్పందాన్ని విమర్శించి, అది మనకు నష్టదాయకమని అభిప్రాయపడ్డ వారందరిపైనా కాంగ్రెస్ పాలకవర్గం మొదట్లో ఆగ్రహించింది. ఆ విమర్శకు అందరికీ సంకుచిత్వాన్ని, దురుద్దేశాలనూ ఆరోపించింది. క్రమక్రమంగా యథార్థం బైటపడుతూండే సరికి కాంగ్రెస్ వారికే కనువిప్పు కలుగుతున్నది. అటువంటి కొద్దిమంది మంత్రివర్గాన్ని ప్రశ్నలు వేయడం ప్రారంభించారు

శ్రీ లాల్ బహాదుర్ జీవించియుంటే, ఏం జరిగేదో ఆయన సజాయితీకు ఏ విధంగా ఉండేవో, ఎటువంటి చర్యలు తీసుకునేవారో తెలియదు. ఇంత మోతకతనం ఉండేదికాదని మాత్రం ఖచ్చితంగా అనుకోవచ్చును ఒక ఘట్టం దాటిపోయాక శత్రువులకు బుద్ధిచెప్పడం తప్పనిసరి అని ఆయన ధైర్యమైన నిర్ణయాలను తీసుకున్నారు. శాంతిప్రియుడు గనక ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. దానిని భగ్నపరిస్తే ఆయన సహించరని పాక్ నియంతలు కూడా అర్థంచేసుకొని ప్రవర్తించి ఉండేవారు.

ఇవాళ పాలకవర్గం మారింది; విధానాలు మారాయి మొన్న లోక్‌సభలో మాటాడుతూ శ్రీ చవాన్, "తాష్కెంట్ ఒప్పందాన్ని మనం కృతనిశ్చయంతో అనుసరిస్తాము" అన్నారు ఏతే "దానిని పాటిస్తూనే, కొత్త సన్నివేశాలు వస్తే మాత్రం ఎదుర్కొడానికి సన్నద్ధంగా ఉంటాము" అని వివరించారు.

రాజ సౌన్, జమ్మూ, పంజాబ్ సరిహద్దులలో పాకిస్తాన్ తన సైన్యాలను మోహరిస్తున్నది. చైనా అరుణాచల్ ప్రదేశ్‌ను తన "శత్రువుల"తో పోరాడితే సర్వనాశనమూ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు చైనా నియంతలు ప్రకటిస్తున్నారు

పాకిస్తాన్ రేడియో ప్రగల్భాలకు సంబంధించినంతవరకూ రష్యా మౌనంగా ఉంది అమెరికా మాటాడుతూ పాకిస్తాన్, చైనాల రెండూ కలిసి ఇండియాపైన పొంచి వున్నాయని హెచ్చరిస్తున్నాయి. ప్రెసిడెంట్ జాన్సన్ ఒక్క చైనాగురించి మాత్రమే ప్రస్తావిస్తారు.

మన డిప్లొమసీ సాధించిన ఫలితాలు యీ విధంగా ఉన్నాయి.

రైలు ప్రయాణీకునివద్ద డబ్బు దొంగిలించిన వ్యక్తికి రెండేళ్ల శిక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)
సికింద్రాబాద్, మార్చి 30

సికింద్రాబాద్ రైల్వే గౌరవ స్పెషల్ మేజిస్ట్రేట్ డాక్టర్ టి. శాంతారావు నడుస్తున్న రైలులో నాయకపు అతడు 70 సంవత్సరాల వయస్సు గల ఒక ప్రయాణీకునివద్ద ఇటీవల తమదొంగతనం చేసిన రాయచూరు జిల్లా యాదగిరి నివాసి అయిన గోపాల్ సింగ్ అనువానికి రెండేళ్ల కఠిన శిక్ష విధించారు.

బోర్నాపూర్‌కు చెందిన శ్రీ రాజా వెంకట్ అనే ఒక ధనిక భూస్వామివద్ద మేనేజరుగా ఉన్న శ్రీ రామప్ప మూడవ తరగతి రైళ్లో లోగిలో ప్రయాణం చేస్తూండగా దానిలోనే ముద్దాయికూడ ఉన్నాడని రామప్ప హైదరాబాదునుండి వస్తున్నారని ప్రాసిక్యూషన్‌లో తెలుపబడింది. రైలుయిస్తే లక్షిరీ గాఢ నిద్రలోఉన్న శ్రీ రామప్పను ముద్దాయి గమనించి ఆయన నడుముచుట్టూ పట్టలో మూట కట్టిఉన్న 3374 రూపాయల మొత్తాన్ని మూట తీసిరాయచుకు ద్వారా జారిపోడు విజయవాడ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారంమీదుగా ముద్దాయి పారిపోతుండగా డ్యూటీలో ఉన్న సుల్తాన్ అనే ఒక కానిస్టేబుల్ అనుమానంతో వెంటాడి వానిని అరెస్టు చేసాడు పోలీసులు నిందితునివద్ద చోరీ సొమ్మును పూర్తిగా వశపరచుకొన్నారు. ఈ మధ్యలో శ్రీ రామప్ప నిద్రలేచి నడుముకు కట్టుకొన్న డబ్బు మూట కనపడక పోయేసరికి ఆయన దిగ్భ్రాంతుడై విజయవాడ రైల్వే పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశాడు. రైల్వే పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ హీరాలాల్ పూరి పర్యవేక్షణక్రింద సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శిరంఘువీర్ సింగ్ కేసుపై దర్యాప్తు జరిపారు

కౌముంట్ల హత్యల కేసులో రైల్వేరక్షక్ పై చార్జిషీటు దాఖలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
సికింద్రాబాద్, మార్చి 30

కాచిగూడ రైల్వే పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ హీరాలాల్ పూరి కొత్తకుట్టి, రైల్వేయార్డులో జరిగిన కాల్పుల సంఘటనకు సంబంధించిన కేసులో రైల్వే రక్షణదళానికి చెందిన రక్షక్ వద్దికర్ అనువానిపై వరప్రసాద్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో ఐ.పి.సి 302 సెక్షన్ క్రింద ప్రాథమిక చార్జిషీట్ పెట్టారు. కెమికల్ ఎగ్జామినర్ బలాస్టిక్ లాబొరేటరీ నివేదికలు, నారాయణపేట డిప్యూటీ కలెక్టర్ జరిపిన విచారణ వివరాలు ఆధారంగానే పోలీసులు నిందితునిపై నికరమైన చార్జిషీటును దాఖలుచేశారని తెలుస్తున్నది.

కరువుభత్యం సమస్య పరిష్కారం

గత వారాంతంలో వచ్చిన ఉభయ సభల మాసం రాష్ట్రంలో నానాగెజిటెడ్ సిబ్బంది మార్చి 28న తేదీన సమ్మెచేయటకు చేయుకొన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకొనడం ఇతరకుముదుగా కొంత కాలంనుండి కరువుభత్యం హెచ్చింపులు గురించి జరుగుతున్న చర్చలు తర్వాత భర్తరఫులు నిలిపి చివర్లయిన ఇప్పుడు వచ్చినిర్ణయం. అదివరలోనే చేయబడి నట్టయితే అసలు సమ్మెచేయవలసిరావలసి ఆలోచనకే అవకాశం లేకుండా పోయేది. ప్రభుత్వం చివరకు అంగీకరించి కరువు భత్యం రేట్లు హెచ్చింపు మొదటనే అంగీకరించి ప్రకటించి ఉండినట్లయితే మధ్యకాలంలో ఏర్పడిన గందర్వ అసంతృప్తి నివారణ సిబ్బందిలో కొన్ని వర్గాలవారు కరువుభత్యం హెచ్చింపుకంటే కోరుకున్నవరకే ప్రభుత్వం అంగీకరించి ఉండినట్లయితే ఈ హెచ్చింపు చలవల రాష్ట్రప్రభుత్వం సుమారు ఆరుకోట్లు కుమ్మ భరించవలసి వచ్చేది.

చివరకు నామమాత్రంగా ఈ మన్నన పరిమార్చవలసి వచ్చినదికి రకరకాల కలిగింది. తొలిపోయిన ఉద్యమస్ఫూర్తి సమయంలో కొంత స్థిర అభిప్రాయములు ఏర్పడినవి. ప్రజలే చివరకు సామాన్య పరిస్థితులనికి అగీకరించడం కూడా మరొకవైపు. పరిస్థితులు మారాలన్న అనేవి మరికి కృషి చేసిన అధికారి వర్గాలు సిబ్బంది అభిప్రాయములు ఏమిటి అనేవి కొంతకాలం తర్వాత అర్థమవుతుంది.

అట్లా మిగిలిన సమస్యలను పరిష్కరించటంతో దూరంగా పోయిన మరో సిబ్బందిలో ఏమిటి కొన్ని వారి ఉద్యోగములు అభిప్రాయములు గూడా స్వీకరించుకొనవలసి ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించి ఉండినట్లయితే ఇప్పుడు వచ్చినిర్ణయం. అదివరలోనే చేయబడి నట్టయితే అసలు సమ్మెచేయడంగురించి ఆలోచనకే అవకాశం లేకుండా పోయేది. ప్రభుత్వం చివరకు అంగీకరించి కరువు భత్యం రేట్లు హెచ్చింపు మొదటనే అంగీకరించి ప్రకటించి ఉండినట్లయితే మధ్యకాలంలో ఏర్పడిన గందర్వ అసంతృప్తి వారణ కూడా జరిగేది. ప్రభుత్వ సిబ్బందిలో కొన్ని వర్గాలవారు కరువుభత్యం హెచ్చింపుకంటే కోరుకున్నవరకే ప్రభుత్వం అంగీకరించి ఉండినట్లయితే ఈ హెచ్చింపు వలన రాష్ట్రప్రభుత్వం సుమారు ఆరుకోట్లు కుమ్మ భరించవలసి వచ్చేది. ఇప్పుడు ఈ హెచ్చింపు వలన రాష్ట్రప్రభుత్వం సుమారు ఏడు కోట్లు కుమ్మ భరించవలసి వస్తుంది. ఈ విధంగా ఈ కీలక సమస్య పరిష్కారం ఆలస్యమవటం వల్ల ప్రభుత్వానికి సిబ్బందికి ఇరువురికి నష్టం కలిగింది. తొలిపోయిన ఉద్యమస్ఫూర్తి మళ్లీ కలిగించి ఉద్యమం ఏర్పడకుండా చేయడం ఎలా? ప్రభుత్వ సిబ్బంది ప్రభుత్వానికి మధ్య సత్సంబంధాలు ఏర్పడటానికి అవకాశం కలిగించడం కూడా మరొకవైపు. పరిస్థితులు మారాలన్న అనేవి మరికి కృషి చేసిన అధికారి వర్గాలు సిబ్బంది అభిప్రాయములు ఏమిటి అనేవి కొంతకాలం తర్వాత అర్థమవుతుంది. ప్రభుత్వ తీర్పును ప్రధానంగా ముఖ్యమంత్రి అరువాత ఆర్థిక మంత్రి సమర్థించి వ్యాఖ్యానించి అగీకరించి సిబ్బందికి విషయమంతా అర్థం కలిగించడం కూడా చేయడం ముఖ్యమైనది. ప్రభుత్వసిబ్బంది ప్రతినిధులు ఉద్యోగ సమయంలో కొంత సేపు అభిప్రాయములు వెలిబుచ్చటానికి మాత్రం వీలున్న

బోకారో ప్రాజెక్టు నివేదికకు ప్రభుత్వ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 29 (పి.టి.ఐ)

బోకారో ఉక్కుకర్మాగారనిర్మాణానికిగాను ఇండియా నేడు లాంఛనంగా సోవియట్ సహాయాన్ని ఆమోదించినది.

బోకారో స్టీల్ లిమిటెడ్ అధ్యక్షుడు శ్రీ.ఎస్.సి. హాచూ ప్రాజెక్టు నివేదికకు ఆమోదిస్తున్న లేఖను సోవియట్ సంస్థ ఉపాధ్యక్షుడు వై.ఎస్. సలమెంకోవ్‌కు అందజేశారు.

సహాయాన్ని ఖరారుపరుస్తూ కలమెంకోవ్ కూడా ఒక లేఖను శ్రీ హాచూకు అందజేసారు.

ప్రాజెక్టు నివేదికను ఆమోదించిన సందర్భంగా బోకారో కర్మాగారానికి రెండవ మైలురాయి అని శ్రీ హాచూ అభివర్ణించారు.

1970 సంవత్సరంలోగా 17 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం మేరకు నిర్మాణాన్ని శీఘ్రతరంగా పూర్తిచేయడానికి సోవియట్ ప్రభుత్వం అంగీకరించడంపట్ల శ్రీ హాచూ కృతజ్ఞత తెలియజేసారు.

బోకారో ఉక్కుకర్మాగారనిర్మాణానికి శంకుస్థాపన చేయడానికిగాను వచ్చే నెలమధ్యప్రాంతంలో సోవియట్ ప్రతినిధి బృందం రావడం గురించి కార్మికసంఘాలకు ప్రతిపాదనలు తెలియజేసారు. కార్మిక సంఘాలకు ప్రతిపాదనలకు కృతజ్ఞతలు తెలియజేసారు.

ఆర్.టి.సి సిబ్బందికికూడా ఇతర ప్రభుత్వ సిబ్బందికి సమానమైన కరువు భత్యం ఇచ్చేట్లుగా శ్రీ వి.వి. రాజు ప్రభుత్వాన్ని ఒప్పించగలరని అశాభావం వ్యక్తపరిచినట్టు శ్రీ అమోస్ నేడు జరిగిన ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసారు.

విద్యుచ్ఛక్తి బోర్డుకూడా తన ఉద్యోగులకు ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన కరువుభత్యాన్ని ఇప్పించడానికి ప్రయత్నించగలదని ఆశాభావిస్తున్నట్టు శ్రీ అమోస్ తెలియజేసారు.

విద్యుచ్ఛక్తి, ఆర్.టి.సి. సిబ్బందికి కూడా కరువు భత్యం పెంచాలి

హైద్రాబాద్ ఎన్.జి.వోల సంఘం కార్యదర్శి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29

ప్రభుత్వోద్యోగులు తమ న్యాయమైన కోర్కెల సాధనకై సాగిస్తున్న ఉద్యమాన్ని సమర్థించినందుకు హైద్రాబాద్ స్టేట్ ఎన్.జి.ఓల సంఘం కార్యదర్శి శ్రీ కె.ఆర్. అమోస్ నేడు పత్రికలకు, కార్మిక సంఘాలకు, ప్రతిపక్షాలకు కృతజ్ఞతలు తెలియజేసారు.

ఆర్.టి.సి సిబ్బందికికూడా ఇతర ప్రభుత్వ సిబ్బందికి సమానమైన కరువు భత్యం ఇచ్చేట్లుగా శ్రీ వి.వి. రాజు ప్రభుత్వాన్ని ఒప్పించగలరని ఆశాభావిస్తున్నానని శ్రీ అమోస్ నేడు జారీ చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసారు.

విద్యుచ్ఛక్తి బోర్డుకూడా తన ఉద్యోగులకు ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన కరువుభత్యాన్ని ఇప్పించడానికి ప్రయత్నించగలదని ఆశాభావిస్తున్నట్టు శ్రీ అమోస్ తెలియజేసారు.

బియ్యం వాడకం తగ్గించుకోక తప్పదు

న్యూఢిల్లీ, మార్చి 29 (పి.టి.ఐ)

దేశంలో ఈసడు బియ్యం వాడకాన్ని తగ్గించుకోవడం అనివార్యమవుతుందని కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో ప్రకటించారు.

గోదుమల సరఫరా ద్వారా బియ్యం లోటును గట్టుకోవలసి ఉంటుందని ఆయన అన్నారు.

పశ్చిమబెంగాల్‌లో ఆహార పరిస్థితిపై ఒక ప్రకటన చేస్తూ ఆయన పై విధంగా అన్నారు.

బియ్యం ఖరీదు పెరుగుకూడా దాదాపు 70 లక్షల టన్నుల మేరకు పడిపోవచ్చని కేంద్ర ప్రభుత్వం సరఫరాలేని బియ్యం కూడా గత సంవత్సరంకంటె ఈ సంవత్సరం చాలా తగ్గిపోవచ్చని ఆయన అన్నారు.

సోవియట్ పార్టీ మహాసభ ప్రారంభం

మాస్కో, మార్చి 29 (పి.టి.ఐ)

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 23వ మహాసభలు నేటి ఉదయం క్రెమ్లిన్ భవనంలో ప్రారంభమైనాయి.

మహాసభ ప్రారంభ దృశ్యాలను టెలివిజన్‌లో చూపారు.

విదేశీ పత్రికా విలేకరులను ఎవ్వరినీ సభా భవనంలోకి రానివ్వలేదు.

ఈ సభలను వైజాగ్ బహిష్కరించిన విషయం పత్రికలలో ఎక్కడా రాలేదు.

కారు అమ్మకమునకు

మంచిరసింగ్ కంపెనీలో వున్న 1955 మోడల్ హిందుస్తాన్ లాండ్ మాస్టర్ కారు అమ్మకానికి గలదు. నమ్మకంగా అప్పుడు పంపండి. కారును ఎఫ్.పి. సెంటరు (ఓఆర్ ఇ)లో పోయిబాలాలో చూసుకోవచ్చును. పూర్తి వివరాలకు ఫోన్ నెం. 79251/47

నటరాజ్ ఎలక్ట్రికల్స్

7082 సోమసుందరం వీధి

సికింద్రాబాద్.

ఫోన్: 75728

రెడీ స్టాకుల నుండి లభించును.

1. ఆరునిక డిజైనులో "డేలైట్" బ్రాండ్ ఫ్లూరోసెంట్ లైట్ ఫిక్చర్లు
2. మెర్క్యురీ వేపర్ లాంపులు ఫిటింగ్స్
3. హెచ్. టి. ఎల్. టి. లైను సామగ్రి.
4. అన్ని రకాల విద్యుచ్ఛక్తి పరికరాలు.
5. 500 300 200 100 60 40 15 లాంపులనుంచి వివిధ వైజాల ఫ్లూరోసెంట్ యూనిట్టు.
6. ఐరన్ క్లాడ్ స్విచ్ గేర్లు 15 నుండి 800 ఆంపుల వరకు అన్ని సైజులు
7. ఐరన్ క్లాడ్ డిస్ట్రిబ్యూషన్ బోర్డులు-సింగిల్ మరియు త్రీఫేజ్
8. సీలింగ్ ఫేనుల్ ఎగ్జాస్ట్ ఫాన్, ఎయిర్ సర్క్యులేటర్లు.
9. వివిధ సైజుల ఫ్లడ్ లైట్లు

మీ అవసరాలకు దిగువ తెలిపిన బ్రాంచ్‌లో కూడా సంప్రదించవచ్చును.

కుమార్ ఎలక్ట్రికల్స్

లైసెన్సు హోల్డర్స్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ సప్లయిర్స్

కరీంనగర్ ఎస్.ఎం. జి. రోడ్ హైదరాబాద్.

అధికారుల విజ్ఞప్తిపై గదిబయటికి రాగానే ప్రవీణచంద్రపై కాల్పులు

పత్రికా విలేకరుల గోష్ఠిలో విజయచంద్ర వివరణ

ఆగదిల్వార్, మార్చి 29 (పి.టి.ఐ)

అధికారుల విజ్ఞప్తిని పురస్కరించుకొని, ఆదివాసులను శాంతపరచడానికి ప్రవీణ చంద్రభంజదేవ్ తనగది నుండి బయటికి రాగానే ఆయనను కాల్చివేశారని ప్రవీణ చంద్ర భంజదేవ్ సోదరుడు ఎస్టేర్ ప్రస్తుత మహారాజా శ్రీ విజయ చంద్ర భంజదేవ్ నేడు చెప్పారు.

శ్రీ ప్రవీణ్ చంద్ర భంజదేవ్ హత్యను గురించి నేడు ఇక్కడ ఒక పత్రికా విలేకరుల గోష్ఠిలో వివరిస్తూ శ్రీ విజయ చంద్ర భంజదేవ్ పై విధంగా ప్రకటించారు.

తన సోదరుడు మార్చి 26వ తేదినసే నురణించినప్పటికీ మర్నాటి వరకు తరువాత ఈ విషయం తెలియదని 26వ తేదినాడు ఒక పని మనిషి తన వద్దకు వచ్చి చెప్పినప్పుడే మొదటిసారిగా తనకు ఈ విషయం తెలిసినదని విజయచంద్ర భంజదేవ్ చెప్పారు.

చివరకు స్వయంగా ఈ విషయం తెలుసుకోవడానికి ప్రవీణచంద్ర భంజదేవ్ భవనానికి వెళ్ళినప్పుడు అధికారులు తనను అటకాయించి కొన్ని గంటల సేపు లోపలికి ప్రవేశించకుండా నిరోధించారని ప్రవీణచంద్రను రక్షణ నిబంధనల్రకింద నిర్బంధంలో ఉంచామని ఒక అధికారి తనతో అన్నాడని విజయ చంద్ర భంజదేవ్ చెప్పారు.

తన సోదరుడి మరణం గురించి దర్యాప్తు జరిపాలని కోరుతూ రాష్ట్రపతికి, ప్రధానికి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రికి తాను టెలిగ్రామ్‌లు పంపానని శ్రీ విజయ చంద్ర భంజదేవ్ చెప్పారు

ప్రవీణ చంద్ర భంజదేవ్ మృతి దేహంపై మూడు పోట్లు తుపాకీ గుండ్లు గాయాలు ఉన్నవనీ అయితే శవపరీక్ష శాలలకు నివేదిక ఇంత వరకు అందలేదని నేడు ఇక్కడ అధికార వర్గాల వారు చెప్పారు

ప్రవీణ చంద్ర భంజదేవ్ ముందే ఈ సంఘర్షణకు అన్ని సన్నాహాలు చేసుకొని సిద్ధంగా ఉన్నారని అధికార వర్గాల వారు అన్నారు.

రైల్వేశాఖ ద్రవ్య వినియోగ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 29 (పి.టి.ఐ)

1966-67 సంవత్సరంలో 1485కోట్ల రూపాయల వినియోగాన్ని అనుమతిస్తూ రైల్వేశాఖ ద్రవ్య వినియోగం బిల్లును నేడు రాజ్యసభ ఆమోదించినది

ఈ రైల్వే శాఖామంత్రి శ్రీ యస్.కె. పాటిల్ ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ రైల్వేశాఖలో వ్యాపించిన అవినీతి విషయంలో తనకెంతో ఆందోళన కలుగుతున్నదనీ అయితే ఈ అవినీతిని నిర్మూలించడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నామని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి జిల్లాల పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం నూతన విభాగానికి పార్లమెంట్ సభ్యులు శ్రీ విఠల్ రావు గాడ్గిల్ శంకుస్థాపన చేసినప్పటి దృశ్యం

దేశంలోనే ఆధునిక ఫ్యాక్టరీల యంత్రాల ఉత్పత్తికి కృషి

అవసరమైతే విదేశాలనుండికూడా కొనుగోలు చేయవచ్చని లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 29 (పి.టి.ఐ)

అధికారి కాలాన్ని ఆయుధ కర్మాగారాలకు అమెరికా బ్రిటన్‌ల నుండి సహాయంగా అందిస్తాయని లోగడ అనుకున్న యంత్రాలను ఇప్పుడు దేశంలోనే తయారు చేసుకోవడమో లేక కొత్త కొత్త రకాలు తయారు చేయవలసి ఉన్నదని రక్షణ ఉత్పత్తుల మంత్రి శ్రీ ఎ.యల్. థామస్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

రక్షణశాఖ బడ్జెట్ కు సంబంధించిన పద్దులపై చర్చ జరుగుతున్న సందర్భంలో లోక్‌సభకు తెలుపుతూ ఆయన పై విధంగా ప్రకటించారు.

అమెరికా ప్రభుత్వం సైనిక సహాయాన్ని నిలిపి వేయడంవల్ల స్వయం కృషిపైనే ఆ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకోవడం జరిగినదని ఆయన చెప్పారు.

ఆ రెండు ఫ్యాక్టరీలకు భవననిర్మాణ కార్యక్రమం చురుకుగా సాగుతున్నదనీ, అంబాలారి ప్రాంతపు గోలిదిళ నిర్మాణం రెండు సంవత్సరాలలో పూర్తి కావచ్చునని ఆయన చెప్పారు.

దేశరక్షణకై రూపొందించిన పంచవర్ష ప్రణాళికలో భాగంగా పెద్దకొల్పు తలచిన మిగతా నాలుగు ఫ్యాక్టరీలలో కొన్ని ఇప్పుడు పూర్తి అవుతున్న స్థితిలో ఉన్నాయనీ - కొన్ని పూర్తి అయాయనీ ఆయన చెప్పారు.

1965-66వ సంవత్సరాన్ని కొత్త రకాల ఆయుధాలు మందుగుండు సామగ్రి ఉత్పత్తి సంవత్సరంగా పేర్కొనవచ్చని సిమాన విద్యుచ్ఛక్తి ఫిరంగులవంటి వాటి ఉత్పత్తి ఇప్పటికే భారీయెత్తున ఆరంభమైనదని ఆయన అన్నారు

అమెరికా రష్యా బ్రిటన్ లలో ఒక్కొక్క దేశం రక్షణ పరిశోధనపై 15 కోటి వెచ్చిస్తుండగా ఇండియా ఒక కోటి మేరకే వెచ్చిస్తున్నదనీ మిదు మి స్థితి లో దేశాలు అణ్వస్త్రాలపై అధిక మొత్తాలు వినియోగిస్తున్నవనీ అందు వల్ల ఆదేశాలతో ఇండియాను పోల్చడం సరికాదని శ్రీ థామస్ అన్నారు.

చైనా-పాక్ చెలిమి

చైనా పాకిస్తాన్‌లు తుఱుం తుఱుం కలపడం వల్ల ఇండియా తన్నుస్త్రాన్ని తయారు చేసుకొనవాలనిఅంతకు ముందు జరిగిన చర్చ సందర్భంలో వివిధ పార్టీల సభ్యులు కోరడం జరిగినదని అనేకమైనది

ఒకపక్కన అమెరికా మూపరి సానిక్ విమానాలనూ మరో పక్కన చైనా మిగ్ విమానాలకూ పాకిస్తాన్ కు తమ కూర్చడంచూస్తే కొత్తతరహా సవాళ్ళు వస్తాయని కమ్యూనిస్టువ్యతిరేకి శ్రీ ఇంద్రజిత్ గుప్తా అభివర్ణించారు.

ఆయుధోత్పత్తిలో స్వయంశక్తిపైనే ఆధారపడాలని ఆయనగట్టిగా చెప్పారు

పై ప్రైవేటుపరిశ్రమలలో ఆయుధాలు ఉత్పత్తి చేయాలనేమాటనను ఆయనవ్యతిరేకించలేదు. అయితే జాతీయ దెబ్బతిన కుండా చూడాలనీ ప్రభుత్వం వాటిని బాగా అదుపులో ఉంచుకోవాలనీ ఆయన అన్నారు

ఒక్క ఇండియాకు వ్యతిరేకంగానే లేక యావదాసియాకూ వ్యతిరేకంగా చైనా - పాకిస్తాన్‌లు గూడుపుఠాణీ జరుపుతున్నాయని శ్రీ రఘునాథ్ సింగ్ (కాం) అన్నారు.

అణ్వస్త్ర తయారీగురించి ప్రభుత్వం తన విధానాన్ని పునః పరిశీలించుకోవాలని శ్రీ నాథ్‌పాయ్ సూచించారు.

బస్తర్‌లో పరిస్థితి పరిశీలనకు జోషీ పయనం

రాయపూర్, మార్చి29 పి.టి.ఐ

సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎమ్ జోషీ నేడు అగర్‌పూర్ కువియనమై వెళ్ళారు ఆయన అక్కడ బస్తర్ జిల్లాలో పరిస్థితులను స్వయంగా తెలుసుకోవడం కోసం తాను ఈ పర్యటనను పెట్టుకున్నట్టు శ్రీ జోషీ ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రతినిధికి తెలియజేశారు.

పవర్‌హౌస్‌లో దౌర్జన్య సంఘటన సందర్భంగా మరో ఐదుగురి అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29

నిన్న పవర్ హౌస్ పాగా వద్ద పనిలోకి ప్రవేశిస్తున్న కార్మికులను అడ్డగించి దాడి చేసినారనే ఆరోపణపై నేడు మరో ఐదుగురిని అరెస్టు చేశారు. ఈ సందర్భంలో ఇంతవరకు అరెస్టు చేయబడినవారి సంఖ్య మొత్తం 11.

నిన్న సమ్మె చేసిన కార్మికులందరు పనిలోకి ప్రవేశించారని ప్రకటించారు. ఎవరైనా అశాంతియే సంఘటన జరగకుండా నిరోధించడానికి పోలీసు కాపలా ఏర్పాటు చేసారు.

ఈ సందర్భంలో అరెస్టుచేసిన మొత్తం 11 మంది నిందితులను మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచి కస్టడీలోకి తీసుకున్నారు, దర్యాప్తు కొనసాగుతున్నది.

'పంచాయత్' పక్షపత్రిక ఆవిష్కరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29

గ్రామీణులలో స్వయంగా తమగ్రామాలను అభివృద్ధి చేసుకోవడానికి పంచాయతీరాజ్ విధానం తప్పనిసరి సందర్భం లేదని శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు అన్నారు.

పంచాయతీపతి పక్షిక ప్రారంభోత్సవం సందర్భంలో రాష్ట్ర పంచాయతీరాజ్ మండలి ఏర్పాటు చేసిన సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు

తెలుగులో ప్రచురిస్తున్న పంచాయత్ పత్రిక రాష్ట్రంలోని వివిధగ్రామ పంచాయతీల మధ్య చక్కని అనుసంధాన కర్తగా ఉపయోగపడగలదని తాను ఆశిస్తున్నానని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

లాహోర్ 'వీరులకు' లిషావ్‌చీ పొగడ్త

న్యూఢిల్లీ, మార్చి 29 (పి.టి.ఐ)

భారత - పాకిస్తాన్ యుద్ధంలో లాహోర్ నగరం శత్రువును "వీరోచితంగా ప్రతిఘటించి"నదని చైనా అధ్యక్షుడు లిషావ్ చిహాగడివారని పాకిస్తాన్ రేడియో వ్యాఖ్యానించినది

పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ మలిక్ అమీర్ మహ్మదీ ఖాన్ నేడు లిషావ్ చి గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ లిషావ్ చి పైవిధంగా అన్నారట.

లాహోర్ యుద్ధరంగంలో శత్రువు లాపుదెబ్బ కొట్టారని ఇటువంటి వీరులు గడ్డకు సందర్శిస్తున్నందుకు మాకెంతో గర్విస్తున్నామని లిషావ్ చి అన్నారట.

చైనాతో చర్చలకు రష్యా ప్రతిపాదన

మాస్కో, మార్చి 29 (పి.టి.ఐ)

వైదాంతిక విభేదాల పరిష్కారానికై మాస్కోలో కాని పెకింగ్‌లో కాని ముఖాముఖి చర్చలు జరపాలని చైనా కమ్యూనిస్టు పార్టీకి సోవియట్ యూనియన్ నేడు సూచించింది

చైనా కమ్యూనిస్టు పార్టీ తోటి అల్బేనియా లేబర్ పార్టీ తోటి రష్యా సంబంధాలు దురదృష్టవశాత్తు "అసంతృప్తికరంగా ఉన్నాయని సోవియట్ కమ్యూనిస్ట్ పార్టీ 23వ మహాసభలో ప్రథమ కార్యదర్శి శ్రీ బ్రెజ్నెవ్ అన్నారు.

మాస్కోలో కాని పెకింగ్‌లో కాని ఉన్నతస్థాయిలో ముఖాముఖి చర్చలు జరపడం ప్రయోజనకారి కాగలదని ఆయన అన్నారు విభేదాల పరిష్కారానికి మార్క్సిస్ట్-లెనినిస్ట్ సూత్రాలు పాటించడం పై మార్గాన్ని అవ్వేషించే నిమిత్తం చైనా పార్టీ నాయకులతో సమావేశమై సమస్యలను జరపడానికి ఆయన సంసిద్ధత ప్రకటించారు.

1957 వ 1960 వ సంవత్సరాలలో జరిగిన మహాసభలు ఆమోదించిన వైఖరికి సోవియట్ పార్టీ కట్టుబడి ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు

"కమ్యూనిస్టు ఉద్యమంలో ఏవిధంగానైనా ఒకరు ఇతరులపై పెత్తనం చేలాయించే పద్ధతికి రష్యా కమ్యూనిస్టు పార్టీ పూర్తిగా వ్యతిరేకం అన్ని దేశాల పార్టీలకూ సమాన ప్రతిపత్తి ఉండాలనే సోవియట్ పార్టీ వైఖరి అని ఆయన అన్నారు

పరిస్థితి అనుకూలించి నప్పుడు కమ్యూనిస్టు పార్టీల మహాసభను ఏర్పాటు చేయాలనే తమ సంకల్పమని బ్రెజ్నేవ్ అన్నారు.

అమెరికా దురాక్రమణ వైఖరిఅందరికీ కళ్ళకు కట్టినట్టు కనిపిస్తున్నది ఆ దువల్ల వాషింగ్టన్‌ను గుడ్డిగా అనుసరించడం వల్ల సంభవించే ప్రమాదాన్ని దాని మిత్రరాజ్యాలు గమనిస్తున్నాయి. తత్ఫలితంగా పెట్టుబడిదారీ రాజ్యాల కూటమిలో కొత్తగా సంక్షోభాలు విభేదాలు లేస్తున్నాయని ఆయన చెప్పారు

అమెరికాతన దురాక్రమణ విధానాలను కొనసాగిస్తు పెక్కు స్వతంత్ర రాజ్యాలను గుప్పిటలోకి తెచ్చుకొని తద్వారా పాశవిక నివృద్ధికి ఆటంకమవుతుందని ఆయన అన్నారు.

ఆయుధోత్పత్తిలో ప్రముఖ సామ్రాజ్య వాద దేశాలు పోటీ పడడం వల్ల ఇతర దేశాలు కూడా ఆత్మ రక్షణకు గాను సైనిక కార్యక్రమాలకు అధిక నిధులను వెచ్చించవలసి వస్తున్నదని ఆయన అన్నారు

దురాక్రమణదారులను ఎదురు దెబ్బ కొట్టడం అంతర్జాతీయ ఉద్రిక్తత మరింత తీవ్రంకాకుండా నిరోధించడమే రష్యా విధానమని ఆయన చెప్పారు.

కమ్యూనిస్టు రాజ్యాల ఐక్యతను పటిష్టం చేయడమే రష్యా విదేశాంగ విధాన ఆశయమని ఆయన అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుని నగర కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 29

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ రేపు మధ్యాహ్నం రెండు గంటలకు విమానంలో మద్రాసునుండి ఇక్కడికి వస్తారు.

డాక్టర్ పి. తిరుమలరావు గారు రచించిన "గడచినరోజులు" గ్రంథాన్ని ఆవిష్కరించడం కాంగ్రెస్ అధ్యక్షుని నగర కార్యక్రమంలో మొదట అంశం.

గ్రంథావిష్కరణ సభ సాయంత్రం 5 గంటలకు రవీంద్ర భారతిలో జరుగుతుంది.

31వ తేదీ ఉదయం ఫతేమైదాన్ పెరేడియంకు లాల్ బహదూర్ శాస్త్రి పేరుపెట్టే కార్యక్రమంలో పాల్గొంటారు ఆ రోజు సాయంత్రం 3 గంటలకు విమానంలో ఢిల్లీ వెడతారు.

డాక్టర్ ఎమ్. ఎస్. అనే ఆస్పత్రినుండి విడుదల

న్యూఢిల్లీ, మార్చి 29 (పి.టి.ఐ)

హార్లమెంట్ సభ్యుడు డాక్టర్ ఎమ్. ఎస్. ఆనేను ఆస్పత్రి నుండి విడుదల చేసారు. గుండెపోటు రాగా ఆయనకు రెండు వారాల క్రితం వెల్లింగ్టన్ ఆస్పత్రిలో చేర్చారు.

సరిహద్దులలో పాక్ సేనల కేంద్రీకరణ

దాడిజరిగితే ప్రతిఘటించడానికి చర్యలు గైకొన్నట్టు లోక్‌సభలో చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 29

సరిహద్దులలో పాకిస్తాన్ తన సేనలను కేంద్రీకరించిన విషయం ప్రభుత్వానికి తెలుసునని ఒకవేళ దాడి జరిగితే ప్రతిఘటించడానికి వీలుగా ముందు జాగ్రత్తలు రక్షణ చర్యలు గైకొనడం జరిగినదని రక్షణమంత్రి శ్రీ వై.బి. చవాన్ నేడు లోక్‌సభలో ప్రకటించారు

శ్రీ యస్పాల్ సింగ్, తదితరులు ఇచ్చిన కాల్ అటెన్షన్ నోటీసులకు సమాధానమిస్తూ ఆయన పై ప్రకటన చేసారు

ఇప్పుడే దాడి జరిగే ధోరణిలో సేనల కేంద్రీకరణ జరిగినట్టు తెలియలేదని ఆయన చెప్పారు. సరిహద్దులలో పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నామని సభకు ఆయన హామీ ఇచ్చారు.

చైనానుండి దాడి జరిగితే ప్రతిఘటించడానికి పూర్తిగా సన్నద్ధమై ఉన్నామా అని ఒకరు ప్రశ్నించగా, "ఉన్నాము" అని హర్షధ్వానాలమధ్య శ్రీ చవాన్ ప్రకటించారు.

"చైనా పాకిస్తాన్‌లు రెండూ కలిసి నేడో రేపో దాడి జరిపితే ప్రతిఘటించడానికి ప్రభుత్వంసన్నాహమేనదా?" అని ప్రశ్నించగా." రక్షణకు సంబంధించిన జాగ్రత్తలు గైకొన్నామని మాత్రం చెప్పగలను" అని రక్షణమంత్రి సమాధానమిచ్చారు.

తాష్కెంట్ ప్రకటనకు విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్న విషయాన్ని రష్యా దృష్టికి తీసుకువెళ్ళడం జరిగినదనీ, మాస్కోకూడా పరిస్థితి గమనిస్తున్నదనీ మనం మాత్రం తాష్కెంట్ ప్రకటనకు పూర్తిగా కట్టుబడి ఉండాలనీ శ్రీ చవాన్ మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

శ్రీమతి ఇందిరాగాంధీ అమెరికా పర్యటన సమయంలో వాషింగ్టన్‌పై వత్తిడి తెచ్చామనో లేక తన శక్తిని గురించి ప్రజలలో నమ్మకం కలగజేయడం ద్వారా తన బలహీనతను మరుగుపరచుకుందామనో ఈవిధంగా పాకిస్తాన్ తన సేనలను కేంద్రీకరించి ఉండవచ్చనే సభ్యుని అభిప్రాయంతో ఆయన ఏకీభవించారు. అయితే దానికోసమే పాకిస్తాన్ యత్నిస్తున్నదా అనే విషయాన్ని తానుసరిగా చెప్పలేనని ఆయన అన్నారు

కాశ్మీర్ విషయంలో తాష్కెంట్ ప్రకటనపై తుట్టో మొదలెట్టినదాన్ని వారు చేసిన ప్రకటనలు చూపానని "దానికి తప్పుడు వ్యాఖ్యానం చేయడానికి వారు యత్నిస్తూ ఉండవచ్చనీ శ్రీ చవాన్ అన్నారు.

6 వ సంయుక్త వారం!

ఏరోకి - హైదరాబాద్ నేడు, 2 ఆటలు 5-45, 9-30

అజంతా-సికింద్రాబాద్ రోజు 3 ఆటలు, 2-00, 5-45, 9-30

శ్రీనివాస్-వరంగల్

పెండ్లికన్న ముందు - పెండ్లి తరువాత

45 సంవత్సరములనుండి అనుభవముగలభారత దేశములోనేగాక ఇతర దేశాలలో పేరుగాంచిన డాక్టర్ హోమాన్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) మగవాండ్రుగాని ఆడవాండ్రు గాని గుప్తరోగముగలవారు డాక్టరుగారినిసంప్రదించిమొదటిదినమే పరిపూర్ణ యౌవ్వనము పొందండి డాక్టరుగారు అతల రోగులను బాగుచేసినారు.

ఒకవేళ చిన్నతనములో చెడుపనులవల్లనైన మరియు పెద్దవయస్సులో బలహీనతవల్లనైన, మరియు ఏ విధమువల్లనైన బలహీనము తగ్గనయెడల మీరు భయపడకూడదు. డాక్టరువద్దకు వచ్చి మీ జీవితము ఎప్పటికీ సుఖముగా నుండుకోగలరు.

ముఖ్యవివరము:- ప్రతిఒక్క బలహీనత, జ్ఞాపకశక్తి లేకపోవడం, మీరు తిన్న అన్నము శరీరానికి పట్టక బలహీనత ఉన్న యెడల మూత్రము యొక్క పరోగమైన, పైత్య, దమ్ము, పరిధమైన మీకు సంతోషము లేకుండా జాగుగా చేయబడును. సరముల బలహీనత విజిలిమిషన్ లతో చేయబడును. ఒకేరోజు జాగుగా చేయబడును. సంప్రదించు సమయము:- ఉ॥ గం. 9-00 నుండి 1-00 వరకు సా॥ 4-00 గం. నుండి 9-00 వరకు

మేనేజర్ : కుల్దీప్ మెడికల్ హాల్ (1947 స్థాపితము)

మొఘలంజాహీరోడ్, మోజంజాహీమార్కెట్ వద్ద, హైదరాబాద్ (ఏ.పి.)

రాష్ట్ర ప్రభుత్వ సమాచార శాఖ సమర్పించు

సోవియట్ చలన చిత్రోత్సవాలు

ఏప్రిల్ 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు

కమల్ టాకీస్‌లో

ప్రతిరోజు కార్యక్రమం మార్చబడును

కోజువారీ టికెట్లు రు 2-00, 1-00, 0-50

సాయంత్రం 6 గంటల ఆట రాత్రి 9 గంటల ఆటకు

సీజన్ టికెట్లు

బాల్కనీ రు. 10-00, ఫస్ట్‌క్లాస్ రు. 5-00

సీజన్ టికెట్ అడ్వాన్స్ బుకింగ్‌కు

టూరిస్టు ఇన్ఫర్మేషన్ బ్యూరోవద్ద ఏర్పాటు గలవు

టి. రామచంద్రరావు

డైరెక్టర్

కరీంనగర్ జిల్లాలో సాంకేతిక కళాశాల నెలకొల్పాలని పట్టు

కరీంనగర్, మార్చి 29

స్థానిక ఎస్. ఆర్. ఆర్. ప్రభుత్వ సాయం కళాశాల వార్షికోత్సవం ఈ నెల 24 న కరీంనగర్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్రమంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు విద్యోన్నతి సందేశమంయిస్తూ విద్యారంగంలో సాధించిన ప్రగతిని ప్రస్తావించారు.

సభాధ్యక్షులు శ్రీ చొక్కారావు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో సాంకేతిక కళాశాలగాని వ్యవసాయ లేక వైద్యకళాశాలలలో ఏ ఒకటి అయినా ఏర్పాటుచేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. జగిత్యాల ప్రాంతాలలో రెండు ఆర్టు సైన్సు కళాశాలలు నెలకొల్పడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినందుకు ఆయన ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు.

అంతకుముందు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ బి. వి. తలపతిరావు ముఖ్య అతిథులు సభికులకు స్వాగతం చెప్పారు. కార్మికశాఖాధికారి అధ్యక్షుడు శ్రీ అనగాని భగవంతరావు మాట్లాడుతూ క్రమశిక్షణ పాటించవలసిందని విద్యార్థులకు విజ్ఞప్తి చేసారు. విద్యార్థిసంఘ కార్యదర్శి శ్రీ ఆర్. శాస్త్రాల్ రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావుకు స్వాగత పత్రం సమర్పించారు. విద్యార్థిసంఘ కార్యదర్శి శ్రీ పి. బాబీరావు వందన సమర్పణ చేసారు.

కళ్యాణ రాష్ట్రమంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు రాష్ట్రగీత కార్మికుల పారిశ్రామిక సహకార సంస్థల సమాఖ్య సర్వసభ్య సమావేశానికి హాజరైనారు. సమావేశానికి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ వి. రాములు (ఎం. ఎల్. ఎ) అధ్యక్షత వహించారు. సమావేశంలో శ్రీయుతులు జె. చొక్కారావు అనగాని భగవంతరావు ప్రసంగించారు. సమావేశం అనంతరం మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించారు. ఆయనకు శ్రీ బి. వెంకట్రామారావు స్వాగతం చెప్పారు.

అనంతపురంలో ప్రముఖ నటకునికి ఘన సన్మానం

అనంతపురం మార్చి 29

ప్రఖ్యాత నటకుడు శ్రీ రొద్దం హనుమంతరావును ప్రభుత్వం తరపున జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ గోపీధారరావు సన్మానించారు. లలిత కళా పరిషత్ ఆవరణములో జరిగిన సన్మాన సభకు శ్రీ పి యస్ శర్మ అధ్యక్షత వహించారు. శ్రీ రొద్దం హనుమంతరావు నాట్యకళకు చేసిన సేవను గురించి శ్రీ యుతులు కె. సత్యరంగారావు, డి. సత్యనారాయణ, పి. వెంకటాచలం గోపీధార్ ఉపన్యసించారు.

శ్రీ రొద్దం హనుమంతరావు లాయరుగావుంటూ నటనాకళ కిగలిగిదాదాపు 46 సం. నాట్యకళకు సేవ చేశారు. అనేక నాటకాలను ప్రదర్శించారు అనేకమంది యువకులకు ప్రోత్సాహమిచ్చి ప్రోత్సహించారు. సంగీత నాటక అకాడమీ యేర్పడినప్పటినుండి దీని కార్యవర్గ సభ్యుడుగా వుంటున్నారు. రాయలసీమకు ప్రత్యేకించబడిన నాటక విద్యాలయాన్ని అనంతపురంలో నెలకొల్పుటకు అనుమతించడమేకాక దీనికి గౌరవ ప్రిన్సిపాల్ గా శ్రీ రొద్దం హనుమంతరావును నియమించారు. శ్రీ రొద్దం తనకు కానుకగా అందిన వందరూపాయల మొత్తాన్ని నాటక విద్యాలయానికి సమర్పించారు.

శ్రీ రామచంద్రరావు వందన సమర్పణ చేశారు.

జనసంఘ నిధికి కోనసీమ తరపున 17 వేల సమర్పణ

అమలాపురం, మార్చి 29

అఖిలభారత జనసంఘ కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయను వచ్చే నెలలో ఇక్కడికి ఆహ్వానించి మన సన్మానం చేసికొని సీమతరపున 17 వేల రూపాయల నిధిని సమర్పించడానికి భారతీయ జనసంఘ అమలాపురం శాఖ నిశ్చయించింది. ఇటీవల జరిగిన స్థానిక శాఖ సర్వసభ్య సమావేశం ఈ నిర్ణయం గైకొన్నది.

కొడిమ్యాల ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

కొడిమ్యాల మార్చి 29

మార్చి 19, 20 తేదీ, ఆదివారములలో కొడిమ్యాలలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం జరిగినది. సాహిత్యోపన్యాసాలు కవి సమ్మేళనం అష్టావధానం ఆటల పోటీలు. తరగతి గదుల అలంకరణం విద్యార్థినుల నాట్య ప్రదర్శనలు నిర్వహించ బడినవి.

జిల్లా పరిషత్తు విద్యాశాఖ ఉపకార్యదర్శి శ్రీ వి నాగేశ్వరశర్మ శతావధాని కృష్ణమాచార్యులు కె. సంపత్కుమార, వేముగంటి నరసింహాచార్యులు, గోపాలకృష్ణశర్మ మృత్యుంజయశర్మ లక్ష్మీనృసింహ శర్మ అష్టావధాని కార్యక్రమాలలో పాల్గొన్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. రామారావు నివేదికను చదివారు విద్యాశాఖా కార్యదర్శి బహుమతి ప్రదాన మొనర్చిన తిత్యాతతృప్తజ్ఞులతో కార్యక్రమము ముగిసినది రాత్రి విద్యార్థులు "శ్రీ కృష్ణ పాండవీయం" నాటకమును ప్రదర్శించారు.

అచ్చంపేట ఎన్. జి. వో ల సంఘ ఎన్నికలు

నుమాబూలీనగర్, మార్చి 29

హైదరాబాదు ఎన్. జి. వో ల కేంద్ర సంఘం అచ్చంపేటశాఖ నూతన కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు. అధ్యక్షుడు ఉపాధ్యాయులు శ్రీ జి రమానందన్ రెడ్డి శ్రీ సి. వెంకటనారాయణ కార్యదర్శి శ్రీ వి. శేషాచారి సంయుక్త కార్యదర్శి శ్రీ నరసింహారెడ్డి, కోశాధికారి శ్రీ వి. కె. గుప్త

నాలుగవ ప్రణాళికకు రష్యా సహకారం

విదేశ ఆర్థిక వ్యవహారాల కమిటీ అధ్యక్షునితో కాల్ చర్చలు

మాస్కో మార్చి 29 (పి టి ఐ)

భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ నిన్న విదేశ ఆర్థిక వ్యవహారాల కమిటి అధ్యక్షునితో సమావేశమై భారతదేశపు నాలుగవ పంచవర్ష ప్రణాళికకు సోవియటు సహాయాన్ని గురించి చర్చలు జరిపారు. ఈ సందర్భంలో తుది విన్నపాలు చేయడానికి సోవియట్ ప్రతినిధివర్గంత్వరలో భారత దేశానికి బయలు దేరుతుంది.

వచ్చే సంవత్సరం ప్రభుత్వ యాజమాన్యరంగంలో నెలకొల్పే బృహత్ వ్యవసాయ క్షేత్రాలకు కావలసినయంత్రాలు ఇతర పరికరాలను భారతదేశానికి సోవియటు రష్యా ఇస్తుందని తెలుస్తూంది. భారతదేశంలో నాలుగవ ప్రణాళికా కాలంలో నెలకొల్పదలచిన ఇట్టి 10 వ్యవసాయ క్షేత్రాలకు కూడా రష్యా యంత్రాలను సహాయం చేస్తుంది

క్షేత్రాలకు ప్రధానంగా అవసరమైన పత్రాలను ఈ క్షేత్రాలు ఉత్పత్తి చేస్తాయి

ఈ సందర్భంలో చర్చలు జరపడానికి భారత ప్రతినిధివర్గం ఇటి త్వరలో మాస్కో వెడుతుంది.

వచ్చేనెల 1 నుండి దక్షిణ రైల్వేలో కొత్తప్రెయిన్ల ఏర్పాటు

విజయవాడ డివిజనల్ సూపరింటెండెంటు వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, మార్చి 29

వచ్చేనెల 1వ తేదినుండి మద్రాసు-న్యూఢిల్లీ, మధ్య నడుపబడిన సదరన్ ఎక్స్‌ప్రెస్ ప్రెయిన్లను డీజెల్ తో నడుపుతారని, మద్రాసునుండి న్యూఢిల్లీకి వెళ్లే ఈ ప్రెయిన్ల ప్రయాణ కాలాన్ని 4 1/2 గంటలకు ఢిల్లీనుండి మద్రాసుకు వచ్చే వీటి ప్రయాణ కాలాన్ని 3 1/2 గంటలకు తగ్గిస్తారని దక్షిణ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ వెంకట్రామణి (విజయవాడ) వెల్లడించారు.

సదరన్ ఎక్స్‌ప్రెస్‌లో ఉండే మూడు బోగీలలో ఒక ఎయిర్ కండిషన్ మొదటి తరగతి బోగి అని మిగిలిన రెండు హైదరాబాదునుండి న్యూఢిల్లీకి వెళ్లే బోగీలని విటన కాజీపేటలో వేరుచేస్తారని ఆయన చెప్పారు. మద్రాసు-హౌరా మెయిల్ వేగాన్ని పెంచడానికై కొన్ని చర్యలు వివరిస్తూ వీటివల్ల వర్షాడే ఇబ్బందులను తొలగించడానికి చేసిన ప్రత్యామ్నాయ పనుల్నాట్లను శ్రీ వెంకట్రామణి వివరించారు

మద్రాసు-హౌరా, మద్రాసు-హైదరాబాదు ఎక్స్‌ప్రెస్ ప్రెయిన్లను గుంటూరు మచిలీపట్నం మధ్య ఒకహాల్టు ప్యాసింజరును వచ్చేనెల 1వ తేదీనుండి ప్రవేశపెడుతున్నట్టు డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు శ్రీ సింగ్ తెలియచేసారు. మీటర్ గేజ్ సెక్షన్‌లో గుంటూరు దోనకొండ మధ్య నడిచే 1047 1042 ప్యాసింజర్ ప్రెయిన్లను నందిగామవరకు పొడిగిస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ ఈ నెల 27 వ తేదీన నగరానికి వచ్చినప్పుడు విమానాశ్రయంవద్ద గవర్నర్, ముఖ్యమంత్రి ప్రభృతులు ఆయనకు స్వాగతం చెప్పినపటి దృశ్యం.

అగ్ని ప్రమాదంలో ఇద్దరు బాలుర దుర్మరణం

నిజామాబాద్ సమీప గ్రామంలో ఘోర సంఘటన

హైదరాబాద్, మార్చి 29

నిజామాబాద్, సమీపంలో ఉన్న గుళ్ళపేట్ గ్రామంలో నిన్న సంభవించిన అగ్ని ప్రమాదంలో ఇద్దరు బాలురు మరణించారని, 17 ఇళ్ళు దగ్ధమయినవని తెలుస్తున్నది.

ఈ అగ్ని ప్రమాదంలో కొన్ని పశువులు కొట్టాలుకూడా దగ్ధమయినందున 20 పశువులుకూడా మరణించినట్టు వేడు. ఇక్కడ పోలీసులు ప్రధాన కార్యాలయానికి చేరిన సమాచారం ద్వారా తెలుస్తున్నది.

అమీర్ పేటలో చోరీ సందర్భంలో ఒక వ్యక్తి అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29

